అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 02 జూలై 2024 పేజీలు : 04

# ప్రజల మనసుల్లో నిలిచేలా పనిచేస్తాం..!

-మాది మాటల ప్రభుత్వం కాదు..చేతల ప్రభుత్వం
-పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ
-రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్
-ఉరవకొండలో పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి పయ్యావుల కేశవ్, కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్



ఉరవకొండలోని పాతపేటలో వృద్ధులకు పింఛన్ నగదును అందిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, అనంతపురం నగర పాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్ తదితరులు

**ఉరవకొండ, జూలై 1 ప్రభాతవార్త**

ప్రజల మనసుల్లో నిలిచేలా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సోమవారం ఆయన నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని 8వ వార్డు పాతపేట ఆంజినేయస్వామి ఆలయం, అద్దంకమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లబ్దిదారులు, పార్టీ శ్రేణులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, అనంతపురం నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్‌లతో కలిసి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్‌ను లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి మంత్రి పంపిణీ చేశారు. తొలుత మంత్రి పయ్యావుల తన స్వగ్రామం పెద్ద కౌకుంట్లలో లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం ఉరవకొండకు చేరుకొని ఉదయం మొదలు మధ్యాన్నం వరకు పట్టణంలోని ప్రతివార్డులో లబ్దిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడుతూ పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఉదయం 6 గంటల నుంచే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారని అన్నారు. వాడవాడలా సమాజ హితం కోరే నాయకులు, అధికార యంత్రాంగం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాలుపంచుకొంటున్నారన్నారు. గత ప్రభుత్వం దశలవారిగా పెంచి 3,000 చేసిన పింఛన్‌ను మన ప్రభుత్వం 4,000 రూపాయలకు పెంచడం, మూడు నెలల బకాయితో కలిపి 7,000 రూపాయలు పింఛన్ ఇవ్వడం జరుగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయినప్పుడు జరిగిన నష్టం కన్నా గత ఐదేళ్ళలో జరిగిన నష్టం చాలా ఎక్కువన్నారు. అలాంటి

# పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

- రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యం
- మాట తప్పని మహానేతచంద్రబాబు- మంత్రి సవితమ్మ



పింఛన్లను లబ్దిదారులకు పంపిణీ చేస్తున్న మంత్రి సవితమ్మ, తదితరులు

**సోమందేపల్లి, జూలై 1 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముక్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో రాష్ట్రమంతట సంక్షేమ పండుగలు ప్రారంభమయ్యాయని రాష్ట్ర సంక్షేమం, చేనేత, జౌలి శాఖ మంత్రి ఎస్.సవితమ్మ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్నేహలతానగర్‌లో లబ్దిదారులకు ఇంటి వద్దనే పెన్షన్లను పంపిణీ చేశారు. సబ్ కలెక్టర్ కలెక్టర్ అపూర్వ భరత్‌తో కలిసి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా ఉదయాన్నే పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి కాలనీ ప్రజలు, కూటమి నాయకులు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పెన్షన్ దారులతో కలిసి మంత్రి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం సచివాలయ సిబ్బందితో ఇంటింటా వెళ్లి వృద్దులు,వితంతువులు, దివ్యాంగులు ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు తదితర లబ్దిదారులకు జులై నెల పెన్షన్ 4వేలతోకలిపి ఏప్రిల్, మే, జూన్ నెలల పెంచిన మొత్తం 3వేలతో సహా మొత్తం 7వేలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని సామాజిక భద్రతపై మూడవ సంతకం చేశారని, ఈ సంతకంతో ప్రతి నిరుపేద ఇంటిలో పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. నేటి నుంచి సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య, తహశీల్దారు అంజనాదేవి డిఎల్‌డిఓ సమత, ఎస్సై విజయ్‌కుమార్, జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, మండల కన్వీనర్ సిద్దలింగప్ప, మాజీ జడ్పిటిసి వెంకటరమణ, డివి ఆంజినేయులు, చల్లపల్లి రామకృష్ణ, భానుకీర్తి, చాకర్లపల్లి శ్రీరాములు, సిసి హరి, నీరుగంటి చంద్రశేఖర్, సూరి, కిట్టప్ప, వడ్డి సూరి, అమరప్ప, బాబయ్య, ఆకుల రమణ, ప్రభాకర్, ఆన్సర్, డిఆర్ సోము, మహేంద్ర, మద్దిలేటి, గోపాల్, మోహన్, సతీస్, నీరుగంటి అశోక్, తూముకుంట బాలు, జనసేన జేబివుల్లా, నాగరాజు, బిజెపి సోమశేఖర్, నాగప్ప, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాబు సారధ్యంలో రాష్ట్రంలో పురోగమన దిశగా దూసుకుపోతుంది

- అభివృద్ధి, సంక్షేమం అన్న నినాదంతోనే టిడిపి ప్రభుత్వ పాలన
- ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కందికుంట



లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న కందికుంట, వాల్మీకి పవన్

**కదిరి, జులై 1 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమ ంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్రం పురోగమన దిశగా అభివృద్ధి పథంవైపు ముందుకు తీసుకెళ్తుందని కదిరి ఎమె ్మల్యే కందికుంట వెంకట ప్రసాద్ స్పష్టం చేశారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ కార్యక్రమంలోభాగంగా సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మాజీ ముఖ్యమంత్రి టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో ఎ న్టీఆర్ భరోసా పథకం కింద లబ్దిదారులకు ఎమె ్మల్యే చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమం అన్న నినాదంతో తమ ప్రభుత్వం అడుగులు వేసి ఆ దిశగ ప్రభుత్వ పాలనను అందిస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలను నెరవేర్చి హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ.2వేల పింఛన్ ను ంచి లబ్దిదారులకు 3వేలు ఇవ్వాడానికి ఐదు సంవత్సరాల కాలం పట్టిందన్నారు. అయితే తమ ప్రభుత్వం ఏర్పడిన 26 రోజుల్లోనే రూ.4వేల పింఛన్‌తోపాటు ఏప్రిల్, మే, జూన్ మాసాలకు చెందిన బకాయిలను కలిపి రూ.7వేలు పెన్షన్‌ను ఇచ్చి ఎన్నికల మేనిఫెస్టో హామీ మేరకు ముఖ్యమంత్రి బాబు తన మాటను నిలబెట్టుకుని ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పింఛన్లను లబ్దిదారులకు పంపిణీ చేసి తెలుగుజాతి సత్తా ఏంటో చాటిచెప్పిన ఘతన ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. వచ్చే రోజుల్లో సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలెండర్లు, నిరుద్యోగ బృతి వంట పథకాలను అమలు చేయడానికి ఇప్పటికే తమ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేస్తోందన్నారు. ఇదిలా ఉండగా మాట తప్పను మడమ తిప్పను అన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ తమ ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమాలను ఇప్పటికైనా ఆపాలన్నారు. ప్రస్తుతం ఎన్నికల సందర్భంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో తమ ప్రభుత్వం హర్నిశలు కష్టపోడుతోందన్నారు. వైసీపీ నాయకులు తమ ప్రభుత్వంపై దుష్ప్రభావాలు మానుకుని అభజవృద్ధికి సహకరించాల న్నారను. కదిరి నియో జకవర్గంలో మతాలను అడ్డుపె ట్టుకుని రాజకీయాలు చేసిన వారికి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చ ఎప్పారన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి కట్టుగా తన గెలుపుకు కృషి చేసి ఎమ్మెల్యేగా ఎన్నుకున్నందుకు నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటామ న్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేసి అధికారులు, అందరిని సమన్వయం చేసుకుని నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కదిరి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దడానికి అందరూ సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ కౌన్సిలర్లు రంగారెడ్డి, ఎంఎన్‌ఫయాజ్, ఆల్ఫా ముస్తఫా, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, నాయకులు మనోహర్‌నాయుడు, బావుద్దీన్, ఖాదర్ బాషా, మహ్మద్ అలీ, కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా చేయడమే లక్ష్యంగా పనిచేయాలి

- చిత్తశుద్ధితో డయేరియాని అరికట్టాలి - ఆరోగ్యశాఖ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి
- రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యాశాఖామంత్రి సత్యకుమార్ యాదవ్



మంత్రిని సన్మానిస్తున్న దృశ్యం,



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**అనంతపురం కలెక్టరేట్, జూలై 1 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో రాష్ట్రస్థాయి డయేరియా క్యాంపెయిన్ కార్యక్రమం సోమవారం ప్రారంభించడంపై హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమీషనర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌తో కలిసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, డాక్టర్లు, సిబ్బంది, తదితరులతో రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబసంక్షేమం, వైద్య విద్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్‌యాదవ్ మాట్లాడుతూ ముందుగా నేషనల్ డాక్టర్స్‌డే సందర్భంగా డాక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. వైద్యో నారాయణో హరి అని మనమంతా చదువుకున్నామని సమాజంలో డాక్టర్లకు మంచి గౌరవం వుందని భగవంతుడు అన్ని చోట్ల వుండలేడు కాబట్టి తెల్ల కోటు వేసుకున్న డాక్టర్లను భూమిమీదకు పంపారని, అయితే వైద్యరంగంలో విలువలు తగ్గుతున్నాయని అధికారులు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. వైద్యులంతా ప్రజలకు అందించే సేవలు ఎంతో వెలకట్టలేనివని, కోవిడ్ లాంటి విషమ పరిస్థితుల్లో ప్రాణాలను పణంగా పెట్టి అందించిన సేవలు ఈ జాతి గుర్తుపెట్టుకుంటుందన్నారు. జాతీయ స్థాయిలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్రస్థాయిలో ఈ రోజు అనంతపురం జిల్లాలో రాష్ట్రస్థాయి స్టాప్ డయేరియా క్యాంపెయిన్ ప్రారంభించడం జరిగిందన్నారు. పిల్లలకు డయేరియా ప్రబలకుండా నివారించేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని, ఆసుపత్రిలో మౌళిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఐదేళ్లలో ఒక్క మరణం జిల్లాలో సంభవించలేదని ఇందుకు అభినందనలు తెలిపారు. ఆశావర్కర్లు, ఎంఎల్ఒలు, వైద్య సిబ్బంది జాగ్రత్తగా వుండాలన్నారు. ఎక్కడైనా సమస్య వుంటే జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకరావాలని, వాటిని పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 3.7 కోట్ల జింక్ మాత్రలు సరఫరా చేయడం జరిగిందని క్షేత్రస్థాయిలో ఏఎన్ఎం వద్దకు ఓఆర్ఎస్, జింక్ మాత్రలు వెళ్లాయా లేదా అనేది చూడాలన్నారు. వెనుకబడిన రాష్ట్రాలతో కాకుండా తమిళనాడు, కేరళ లాంటి ముందుండే రాష్ట్రాలతో మన రాష్ట్రం ఐదేళ్లలోపు చిన్నారుల మరణాల రేటులో పోటీపడాలన్నారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని హెల్త్ కేర్‌లో ముందంజలో నిలపాలని, ఇందుకు అధికారులంతా బాగా పనిచేయాలన్నారు. హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమీషనర్ డాక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ కింద అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌లో భాగంగా జూలై 1 నుండి ఆగస్టు 31వతేదీ వరకు అతిసారా నియంత్రణ మాసోత్సవ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాష్ట్రస్థాయి స్టాప్ డయేరియా క్యాంపెయిన్ కార్యక్రమం ప్రారంభించడం జిల్లాకు గర్వకారణమన్నారు. డయేరియా క్యాంపెయిన్ స్ట్రాటజీ, జూలై 1 నుండి 14వతేదీన ఐసిడిఎస్, ఆర్‌డబ్ల్యుఎస్, తాగునీరు. శానిటేషన్, పట్టణ గ్రామీణ అభివృద్ధి, విద్య, వైద్యశాఖ పరిధిలో చేపట్టే యాక్టివిటీల గురించి వివరించారు. ఫ్రైడే డ్రై కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని జిల్లాలో డయేరియా అరికట్టేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు.

**రాష్ట్రస్థాయి స్టాప్ డయేరియా క్యాంపెయిన్ :**

ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి స్టాప్ డయేరియా క్యాంపెయిన్ పోస్టర్లను మంత్రి, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమీషనర్ జిల్లా కలెక్టర్, తదితరులు ఆవిష్కరించారు. అనంతరం నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా మంత్రి కేక్ కట్ చేశారు. తదనంతనం మంత్రిని డిఎంహెచ్ఎం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, మెడికల్ టీం, తదితరులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మలేరియా నివారణ డెంగ్యూ నివారణ కార్యక్రమాలు, డ్రైడే ఫ్రైడే, అవగాహన కార్యక్రమాల గురించి మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా మలేరియా అధికారి ఓబులు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యరావు, డిఎంహెచ్ఒ స్టాటికల్ ఆఫీసర్ మహమ్మద్‌రఫీ, ఎన్‌సిడి నోడల్ ఆఫీసర్ నారాయణస్వామి, పిహెచ్‌సి, యుపిహెచ్‌సి, సిహెచ్‌సి, మెడికల్ అధికారులు, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు తప్పని కోర్రీ..లబ్ధిదారులను వదలని వర్రీ..!

- *పింఛన్లు నిలిపివేయండంటూ అధికారులకు నాయకుల హుకుం*
- *ఉన్నతాధికారుల జోక్యంతో యథావిధిగా పంపిణీ*



తమకు పింఛను సొమ్ము ఇవ్వలేదంటున్న వెంగన్నపల్లి బాధితులు



ప్రత్యేకాధికారితో మొరపెట్టుకుంటున్న వెంగన్నపల్లి గ్రామస్థులు

**తాడిపత్రి, జూలై 1, ప్రభాతవార్త**

దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వని చందంగా తయారయింది యాడికి మండలం రాయలచెరువు ప్రాంతంలోని ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారుల పరిస్థితి. రాయలచెరువు, లక్షుంపల్లి, పుప్పాల, వెంగన్నపల్లి తదితర గ్రామాల పరిధిలో కొందరు లబ్ధిదారుల పింఛన్లను తాత్కాలికంగా పంపిణీ చేయకుండా నిలిపివేయాలంటూ కొందరు నాయకులు అధికారులకు హుకుం జారీ చేసినట్లు వాదనలు వినిపించాయి. దీంతో కొందరు పంపిణీ సిబ్బంది జాబితాలో పేరు రాలేదని, స్లిప్పులు ఇవ్వలేదని చెబుతూ లబ్ధిదారులకు మొండి చేయి చూపించే ప్రయత్నం చేశారు. ఇలా దాదాపు 100 నుంచి 150 వరకు పింఛన్లు నిలిపివేయడంతో లబ్ధిదారుల్లో వర్రీ మొదలైంది. ఇక చేసేది లేక వెంగన్నపల్లి బాధితులు పంచాయతీ కార్యదర్శి వసుంధరతో వాగ్వాదానికి దిగారు. పింఛన్లు పంపిణీ చేయండి లేదా చేసేది లేదని రాసివ్వండి అంటూ వాదనకు దిగారు. నా పై అధికారుల దృష్టికి తీసుకొనిపోండి అని ఆమె సలహా ఇవ్వడంతో వారు ఎంపీడీవో సావిత్రి వద్దకు వచ్చి పరిస్థితిని వివరించారు. అదే సందర్భంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి డీటీడబ్ల్యూఓ రామాంజినేయులు రావడంతో ఈ సమస్య ఆయన దృష్టికి వెళ్లింది. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తిస్తే సహించేది లేదని, రాజకీయ వివక్షతో పింఛన్లు ఆపితే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఎంపీడీవోపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఎంపీడీవో సావిత్రి 100% పంపిణీ పూర్తి చేయాలని నగరూరు, పుప్పాల సచివాలయాల పంచాయతీ కార్యదర్శి వసుంధరను ఆదేశించారు. లక్షుంపల్లిలో కూడా పింఛన్లు నిలిపివేయడంపై ఆ పంచాయతీ సర్పంచి పద్మనాభరెడ్డి అధికారులను నిలదీశారు. తాను చెప్పినట్లు కొన్ని పింఛన్లు నిలిపివేయకపోతే ఊరుదాటి పోలేరని తమను ఓ నాయకుడు భయాందోళనకు గురి చేశారని పంపిణీ సిబ్బంది పేర్కొనడంతో పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీసింది. పరిస్థితిని అకలింపు చేసుకున్న సిబ్బంది పింఛన్ల పంపిణీ దాదాపు పూర్తి చేశారు. పుప్పాలలో ఓ నాయకుడు కొందరి పింఛన్ల పంపిణీని నిలిపివేయడం పట్ల అదే పార్టీకి చెందిన ఓ నాయకుని బంధువు చరవాణిలో తీవ్రంగా స్పందించాడు. పింఛన్లను నిలిపివేయమని నీకు ఎవరు చెప్పారంటూ, వైసీపీ నుంచి తెదేపాలో చేరిన నీకు ఇంకా ఆ ఛాయలు పోలేదా అంటూ తీవ్రంగా హెచ్చరించడం మండలంలో చర్చకు దారితీసింది. పింఛన్లను నిలిపివేస్తే ఆ బాధితులు తమ గడపతొక్కి వచ్చి తమను ప్రాధేయపడాలనే ఉద్దేశంతోనే కొందరు నాయకులు ఇలా ప్రవర్తిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తాయి. మొత్తానికి రాష్ట్ర వ్యాప్తంగానూ, నియోజకవర్గ వ్యాప్తంగానూ పింఛన్ల పంపిణీ ఓ పండుగలా జరిగితే యాడికి మండలం రాయలచెరువు పరిసర గ్రామాల్లో ఆందోళనకరంగా సాగడం విశేషం.

# నాయకత్వ పఠిమతోనే దేశ, రాష్ట్రాల అభివృద్ది

- ఫించన్ల పంపిణీలో మంత్రి సత్యకుమార్ యాదవ్, టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరాం



ఫించన్లు పంపిణీ చేస్తున్న మంత్రి సత్యకుమార్‌యాదవ్

**బత్తలపల్లి, ఆగష్టు 1 ప్రభాతవార్త**

నాయకత్వ పఠిమ కలిగిన నాయకులతోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య వైద్య విధ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరాంలు అన్నారు. సోమవారం మండలంలోని వేల్పు మడుగు గ్రామంలో ఎన్టీఆర్ ఫించన్ల భరోసా కార్య క్రమానికి వారు ముఖ్య అతిధులుగా హాజరై లబ్ధిదా రులకు అందజేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లా డుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పెంచిన ఫించన్లను రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ప్రారంభించా రన్నారు. రాష్ట్రంలో 65,18,000మందికి లబ్ధిదారులుం డగా సత్యసాయి జిల్లాలో 2, 72,00మందికి గాను ధర్మవరం నియోజకవర్గంలో 48 వేల మందికి పైబడి వివిధ రకాల పించన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో రాష్ట్రం ఆర్దికంగా చితికి పోయి తీవ్ర అప్పుల ఊభిలో కూరుకు పోయినా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పెంచిన ఫించన్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వైకాపా పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటిన్లు, 16వేల డిఎస్సీ నియామకాలు చేపడుతున్నామన్నారు. పెనుభారం మోస్తూ ప్రజాపాలన అందించేందుకు అడుగులు వేస్తున్న ప్రభుత్వానికి ప్రజల మద్దతు అవసరం ఎంతైనా వుందన్నారు. కూటమి ప్రభుత్వంలో పార్టీల కతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుస్తామన్నారు. టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరాం మాట్లాడుతూ ఫించన్ల పంపిణీతోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన మొదలైందన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలు వివక్షతకు గురయ్యారని,

మిగతా 3లో...

# పెంచిన పింఛన్ అవ్వాతాతలకు అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని

- ఎమ్మెల్యే అమిలినేనికి ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు, పింఛన్ దారులు

శెట్టూరు, జులై 1 ప్రభాతవార్త



పింఛన్ దారులకు పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయం ప్రజలే దేవుళ్లు..సమాజమే దేవాలయం అని భావించి ప్రజలకు అండగా ఉండాలని వారి కష్ట సుఖాల్లో తోడు ఉండాలని భావించి మ ఒదటి సారి పింఛన్ అందించారని అదే స్పూర్తితో నేడు తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ నేటి ఉదయం నుంచి పెంచిన పింఛన్ మొత్తం మూడు నెలలది 3వేలు, ప్రస్తుతం పింఛన్ 4వేలు, కలిపి మొత్తం 7వేలు లబ్దిదారుల ఇళ్ల వద్దకే నేరుగా వెళ్లి అందజేసే కార్యక్రమాన్ని అనంతపురం జిల్లా శెట్టూరు మండలం లక్ష్మంపల్లి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రారంభించారు. అంతకు ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని రోడ్లు, బిటిపి కాలువ పనులు పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహమూర్తి, సర్పంచు చిట్టెమ్మ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, మండల కన్వీనర్ తిప్పేస్వామి, మాజీ జడ్పిటిసి గురుప్రసాద్, పెరుగు పాళ్యం సర్పంచు తీన్మార్ తిమ్మరాజు, తెలుగు యువత మండల అధ్యక్షులు ఖాదర్‌వలి, ఎంపిటిసి లింగప్ప, మాజీ సర్పంచు మరిస్వామి, మాజీ ఎంపిటిసి గంగిరెడ్డి, మాజీ ఎంపిపి చిత్తప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు, గౌని బజ్జప్ప, తలారి సోమనాథ్, ఈరన్న, వీరభద్ర, మహాదేవ, రామకృష్ణ, బోయ విరుపాక్షి, గురుమూర్తి, రామచంద్ర, జనసేన లక్ష్మణ్, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెంచిన పింఛన్ అవ్వాతాతలకు అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్, జులై 1 ప్రభాతవార్త



పింఛన్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహ్యానికి పూలమాలలు వేసి ఆయన ఆశయ సాధనకోసం, తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ నేటి ఉదయమే పెంచిన పింఛన్ మొత్తం మూడు నెలలది 3వేలు, ప్రస్తుతం పింఛన్ 4వేలు కలిపి మొత్తం 7వేలు రూపాయలు లబ్దిదారుల ఇళ్ల వద్దకే నేరుగా వెళ్లి అందజేసే కార్యక్రమాన్ని అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం ముద్దినాయనపల్లి, గోళ్ల గ్రామాల్లో ప్రతిష్టాత్మకంగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవ్వతాతలకు ఇచ్చినమాట నిలబెట్టుకొన్న తెలుగుదేశంపార్టీ

-రెండు సంవత్సరాలలో బీటీపికి సాగునీరు అందిస్తా ఎంఎల్ఎ



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంయల్ఎ

బ్రహ్మసముద్రం జూలై 01 ప్రభాతవార్త,

అవ్వతాతలకు ఇచ్చినమాట ప్రకారం ఫెన్షన్ అందించిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందని ఎంయల్ఎ అమిలినేని సురేంద్రబాబు అన్నారు.మండంలోని గొంచిరెడ్డిపల్లి గ్రామంలో మాజి ఎంపిపి మంజుళ వన్నూరుస్వామి,కోనాపురం గ్రామాలలో సర్పంచ్ మల్లేల వనితమల్లికార్జున అధ్వర్యంలో యన్‌టిఆర్ బరోసా సామాజిక ఫెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం మండల తెదేపా కన్వీనర్ శ్రీరాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గోన్న ఎంయల్ఎ అవ్వతాతలకు ఫెన్షన్ పంపిణీచేశారు అనంతరం కార్యక్రమంలో మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా సూపర్‌సిక్స్ పథకాలలో భాగంగా అవ్వతాతలకు ఇచ్చినహామీ మేరకు ఫెన్షన్ 4000లతోపాటు ఏప్రిల్,మే,జూన్ నెలకు సంభందించిన పెంచిన 1000తోపాటు 7000 ఫెన స్న్ అందించిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని అన్నారు.వైసీపి ప్రభుత్వం వెయ్యిరుపాయలు పెంచడాని ప్రతి సంవత్సరం 250 చొప్పున పెంచుకొంటూ 5 సంవత్సర కాలంలో 3000 అందించారు.తెదేపా ప్రభుత్వం పెంచిన ఫెన్షన్‌తోపాటు హామీఇచ్చిన నాటినుండి ఇప్పటివరకు పెంచిన ఫెన్షన్ ఇచ్చిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అనా అన్నారు.రాబోపే రెండు సంవత్సరాలలో కళ్యాణదుర్గంకు జీవనాడి అయిన బీటీపికి సాగునీరు అందింస్తానని అన్నారు బీటీపికాలువకు భూములు కోల్పోయిన రైతులకు అరకొరగా పరిహారం అందించి చేతులు దులుపుకొన్నారని నారాలోకేష్‌కు బీటీపి కాలువపనులకు సంభందించి రైతులకు పరిహారం అందించాలని కోరానని త్వరలో రైతులకు పరిహారం అందేలా చూస్తానని అన్నారు.మండంలోని ప్రతి గ్రామంలో తెదేపా కార్యకర్తలు నాయకులు గ్రామ సచివాలయ సిబ్బందితోపాటు ఫెన్షన్ ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి,ఉపముఖ్యమంత్రి చిత్రఫటాలకు పాలాభిషేకంచేసి వృధ్దులకు ఫెన్షన్ అందించే కార్యక్రమంను పండుగ వాతావరణంలో జరుపుకొన్నారు.మండల వ్యాప్తంగా ఫెన్షన్‌ల పంపిణీని 95 శాతం పంపిణీ ఒక్కరోజులోనే చేశారని మండల ఎంపిడీఓ దాసానాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండంలోని ముఖ్యనాయకులు,కార్యకర్తలు అన్నిశాఖల అధికారులు పాల్గోన్నారు.

## తన భార్య జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం

శెట్టూరు, జులై 1 ప్రభాతవార్త



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

మండల ఎంపిపి తన భార్య జ్ఞాపకార్థం మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలంలో వైద్య రంగంలో 26 సంవత్సరాలుగా తన సేవలను అందిస్తూ ఎంతో మంది పిల్లలు, ప్రజలకు ఆరోగ్యాలను కాపాడుతూ కరోనా కష్ట సమయంలో కూడా అమూల్యమైనసేవలను అందిస్తూ ప్రజల మన్ననలను పొందిన కీ.శే.వన్నూరక్క 51వ జయంతి సందర్భంగా ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఈ తరుణంలో తులసీరామ్ అనాథ ఆశ్రమంలో వారి కుటుంబ సభ్యులు కుమారులు రాహుల్ సాయి భర్త సోమనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో అందరికీ అన్నదాన కార్యక్రమం చేశారు.

# గడప ముందుకే పెన్షన్ పంపిణీ మాట ఇస్తే నిల బెట్టుకున్న కూటమి

బిజెపి మాజీ మండల అధ్యక్షులు తిప్పేస్వామి

కణేకల్లు, జూలై 01 ప్రభాతవార్త:



ఫించన్లను పంపిణీ చేస్తున్న తెదేపా, బిజెపి, జనసేన నాయకులు

ఎన్నికల ముందు ఎన్డీఏ కూటమి ఇచ్చిన వాగ్దానం మేరకు ఒకటవ తారీకు ఉదయాదన్నే గడప ముందుకే పెన్షన్ పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బంది కూటమి సభ్యులు



చంద్రబాబు చిత్రపటానికి పాలాబిషేం చేస్తున్న నాయకులు...

కణేకల్లు మండల పరిధిలోని ఆదిగాన పల్లి గ్రామంలో బిజెపి, తెలుగు దేశం, జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి మాజీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు తిప్పేస్వామి మాట్లాడుతూ కూటమి ఇచ్చిన మాట ప్రకారం ఒకటో తారీకు ఉదయాన్నే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడమే కాకుండా ఏప్రిల్, మే, జూన్ పెన్షన్‌ను రూ.3వేలతో కలిపి పెంచిన వెయ్యి రూపాయలతో కలిసి మొత్తం రూ.7వేలు లబ్దిదారులకు పంపిణీ చేసిన కూటమి మాట నిలబెట్టుకుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి పథంలో పరిగేడుతుందన్నారు. ఈ ఐదేళ్ల పాలనలో ప్రజలు నానా కష్టాలు పడుతూ కాలము నెట్టుకొచ్చి 2024కోసం వేచి చూసి కూటమి సభ్యులకు పీఠము కట్టబెట్టారన్నారు. కూటమి పై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రుద్రముని, టిడిపి సీనియర్ నాయకులు రామన్న, జీ.పెద్ద వసికెరప్ప, వై.తిప్పేస్వామి, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు కురుబ తిప్పేస్వామి, బిజేవైఎం మండల అధ్యక్షుడు తిప్పారెడ్డి, కట్ర హనుమంతు, కే.రాజు, కే.రేవన్న తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడల పండగలాంటి వాతావరణంలో ఫించన్ల పంపిణీ

రాయదుర్గం, జూలై 01 ప్రభాతవార్త:



ఫించన్లను పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు, సచివాలయ సిబ్బంది...

పట్టణంలోని వాడ వాడల్లో పండగలాంటి వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత ఫించన్లను పంపణీ కార్యక్రమాన్ని సోమవారం తెలుగు తమ్ముళ్ల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు తమ్ముళ్ల, ఫించన్ లబ్దిదారులు ఆయా వార్డుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పట్టణాధ్యక్షుడు పసుపులేటి రాజు, పురుషోత్తం, టంకశాల హనుమంతు, సంపత్‌కుమారీ, బుల్లారి జ్యోతి, ప్రశాంతి తదితరులు ఆయా వార్డుల్లో ఉన్న ఫించన్ లబ్దిదారులకు సచివాలయ ఉద్యోగులతో కలిసి ఫించన్లను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతకు ముందు రూ.3వేలు ఉన్న ఫించన్‌ను రూ.4వేలకు పెంచడం, మూడు నెలల బకాయిలు కలిపి మొత్తం రూ.7వేలు ఫించను ఇవ్వడం జరుగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయినప్పటికి జరిగిన నష్టం కన్నా గత ఐదేళ్లలో జరిగిన నష్టం చాలా ఎక్కువన్నారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆర్థిక రంగం ఏ పరిస్థితుల్లో ఉందేనే అంచనా వేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, ఫించన్ లబ్దిదారులు తదదితరులఉ పాల్గొన్నారు.

# దుర్గంలో భారీ నగదు చోరీ

రాయదుర్గం, జూలై 01 ప్రభాతవార్త:



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ శ్రీనివాసులు

పట్టణంలోని జేఆర్ఎస్ కాలనీలో ఓ ఇంటి తాళం పగుటకొట్టి ఇంట్లో దాచిన రూ.3.5లక్షల నగదును దుడగులు చోరీ చేశారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు కోతిగుట్ట ఏరియాలో ఉన్న తన ఇళ్ల అమ్మకం ద్వారా వచ్చిన నగదును ఇంట్లో దాచినట్లు పేర్కొన్నారు. అర్ధరాత్రి 12గంటల తర్వాత పై ఇంట్లో నిద్రించామని, సోమవారం తెల్లవారుజామున సుమారు 4గంటల సమయంలో ఇంటి తాళం పగుల కొట్టి ఇంట్లోంచి చొరబడి బీరువాను తెరిచి చిందర బందర చేశారన్నారు. ఓ డబ్బాలో దాచిన రూ.3.5లక్షల నగదును, బీరు వాలోఉన్న రోల్డుగోల్డు నగదును దోచుకుపోయినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం 6గంటల సమయంలో గుర్తించి పోలీసులకు సమాచారం అందించామన్నారు. దీంతో రాయదుర్గం సీఐ శ్రీనివాసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# దేని కోసం వస్తున్నాయి గాడిదలు ఏటిఎంలోకి...

ఏటిఎంలోకి వెళ్లాలంటే భయపడుతున్న ప్రజలు...

కణేకల్లు, జూలై 01 ప్రభాతవార్త:




ఏటిఎం లోపన నిలిచుని ఉన్న గాడిదలు

ఇదేమిటి ఏటిఎం లోకి గాడిదలు వస్తున్నాయి. డబ్బు కోసమా అని పొరపాటు పడద్దండి... ఈ ఏటిఎంలో మనుషులకే డబ్బులు కరువయిపోయినాయి గాడిదలకు ఎక్కడ తెస్తారు లెండి అంటున్న స్థానికులు. కణేకల్లు మండల కేంద్రంలోని చిక్కనేశ్వరస్వామి దేవాలయం ఎదురుగా ఉన్న ఇండియన్ ఏటిఎం సెంటర్లోకి వరుసగా గాడిదలు వస్తూ ఉన్నాయి. మనసులు వెళ్లాలంటేనే గాడిదలను చూసి భయపడుతున్నారు. ఈ ఏటిఎంలో మనసులకే డబ్బులు తక్కువ వస్తుంటే గాడిదలకు ఎక్కడి నుండి తెచ్చేది అంటూ ఖతాదారులు హాస్యం అడుతున్నారు. ఏటిఎం పెట్టి డబ్బు సంపాదనే ప్రధాన ధ్యేయంగా చూస్తున్నారే తప్పా ఏటిఎంలోని గార్డు సౌకర్యాలపై యజమాన్యాలు చొరవ తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా యాజమాన్యం ఏటిఎంలోకి గాడిదలు రాకుండా గార్డును నియమించి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి

హిందూపురం, జూలై 1 ప్రభాతవార్త



వసుంధరదేవికి పుష్పగుచ్చం అందచేస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే బాలకృష్ణ సహకారాలతో హిందూపురంలోని జిల్లా స్థాయి ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి పరుస్తామని సూపరింటెండెంట్ డాక్టర్ రోహిల్‌కుమార్ తెలిపారు. సోమవారం హిందూపురానికి ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధరదేవి వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఆసుపత్రిలో మందులు, పరికరాలు, సిబ్బంది కొరత తదితర వాటిపై ఎమ్మెల్యే చొరవ తీసుకుని ఆసుపత్రి అభివృద్ధికి సహకరిస్తారని ఈ సందర్భంగా వసుంధరదేవి హామీ ఇచ్చారు. డాక్టర్స్ డే పురస్కరించుకుని వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# చంద్రబాబు చిత్రపటానికి పాలాబిషేకం

రాయదుర్గం రూరల్, జూలై 01 ప్రభాతవార్త:



సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాబిషేకం చేస్తున్న తెదేపా శ్రేణులు...

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు అవ్వ,తాతలకు ఫించన్ రేటింపు చేస్తూ ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు సోమవారం మండల పరిధిలోని గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న వృద్దులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళ, వ్యాధిగ్రస్తులు తదితర 28రకాల ఫించనదారులు చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాబిషేకం నిర్వహించి పెన్షన్ పండుగను చేసుకున్నారు. మండలంలోని మల్లాపురం తాండ గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మాందేష్‌నాయక్, సుగాలికృష్ణా నాయక్, దేవదాస్ నాయక్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాబిషేకం నిర్వహించారు. కొంతానపల్లి గ్రామంలో మండల కన్వీనర్ హనుమంతు, ఒడ్డెగూడెం గ్రామంలో మాజీ జెడ్పిటిసి విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ గురుసిద్దప్ప, మల్లాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కమలాక్షుడు, వాల్మీకి సిద్దప్ప, జోగప్ప, నరేష్‌రెడ్డి, శంకరప్ప, ప్లాస్టర్ ఇన్‌చార్జ్ సిద్దప్ప పాల్గొన్నారు. కదరంపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సోమశేఖర్ అధ్యక్షతన ఫించన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అలాగే జుంజిరాంపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వీరేష్‌స్వామి, లచ్చన్న చౌదరి, గ్రామ సర్పంచ్ వన్నూరుస్వామి ఆధ్వర్యంలో ఫించన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

# 10,835 మందికి రూ.7.34 కోట్ల ఫించన్ మొత్తం పంపిణీ

గుత్తి, జూలై 1 ప్రభాతవార్త



పెన్షన్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కూటమి ప్రభుత్వం పెంచిన ఫించన్ మొత్తంతో పాటు ఇంటింటా పంపిణీకి శ్రీకారం చుట్టారు. మున్సిపాలిటీలో



గ్రామీణ ప్రాంతాల్లో కూటమి నేతలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కమీషనర్ శ్రీనివాసులు, గ్రామీణ ప్రాంతాల్లో ఎంపిడిఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణ వ్యాప్తంగా 4598 మంది లబ్దిదారులకు గాను 3.16 కోట్లను పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో 6237 మంది లబ్దిదారులకు 4.18 కోట్ల రూపాయలను పంపిణీ చేశారు. 23వ బ్లాక్‌లో మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా పలు వార్డుల్లో గ్రామీణ ప్రాంతాల్లో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలుచోట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎన్నికల హామీ మేరకు ప్రతి ఒక్కొరికి పెంచిన పెన్షన్ మొత్తాన్ని అందచేస్తామని వారు పేర్కొన్నారు. ఫించన్ల ప్రక్రియ ప్రారంభించింది ఎన్‌టిఆర్ రామారావు అని వారు కొనియాడారు. ఆయా గ్రామాల్లో సంబంధిత అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

గుత్తి, జూలై 1 ప్రభాతవార్త



వైద్యులు సమావేశమైన దృశ్యం

గుత్తి పట్టణంలో సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనుష్క హెల్త్ కేర్ సెంటర్‌లో వైద్యులు డాక్టర్ కృష్ణప్రసాద్, డాక్టర్ జయశ్రీలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం అంటే వృత్తిగా కాకుండా బాధ్యతతో రోగులకు పునర్జన్మనిచ్చే అవకాశం వైద్యులకే వుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కుళ్లాయిబాబు, శామ్యూల్, రామచంద్ర, నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్‌సిలో తల్లులకు అవగాహన...

గుమ్మఘట్ట, జూలై 01 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఉన్న పిహెచ్‌సి లో సోమవారం అంగన్వాడీ కేంద్రంలోని తల్లులకు వైద్యాధికారి డాక్టర్ రమేష్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాప్ డైయేరియా కార్యక్రమంను ఆయన ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూలై 1వ తేదీ నుండి ఆగస్టు 31వ తేదీ వరకు డైయేరియా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. వైద్యసిబ్బంది 5సంవత్సరాల లోపు పిల్లలందరి ఇళ్లకు వెళ్లి ఓఆర్ఎస్ పాకెట్లు పంపిణీ చేయాలని, విరోచనాలు అయ్యే పిల్లలకు జింక్ మాత్రలు అందించాలని మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వైద్యసిబ్బందికి అవగాహన చేశారు. అంగన్వాడీ, పంచాయితీ, శానిటేషన్ సిబ్బంది, రూరల్ వాటర్ సరఫరా సిబ్బంది సమన్వయంగా కలిసి ఈ విరోచనాలు అరికట్టాలని సూచించారు. ఈ సమావేశంలో సిహెచ్‌ఓ మురళిధర్, హెల్త్ సూపర్‌వైజర్ ఆది బయమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అంజినమ్మ, ఎఎన్ఎం సువర్ణమ్మ, ఆశావర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# చోళసముద్రంలో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ

- వసుంధరదేవి చేతుల మీదుగా పంపిణీ



ఫించన్లు పంపిణీ చేస్తున్న వసుంధరదేవి

లేపాక్షి, జూలై 1 ప్రభాతవార్త

మండలంలోని చోళసముద్రంలో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్లను హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధరదేవి చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో నందమూరి వసుంధరదేవి ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు వేల రూపాయల పెన్షన్‌ను 4 వేల రూపాయలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి



లేపాక్షిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మండల కన్వీనర్

చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. నారా చంద్రబాబు ఆధ్వర్యంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ప్రస్తుతం ఒక పథకాన్ని దిగ్విజయంగా అమలు చేయడం జరిగిందన్నారు. అనంతరం పెన్షన్ తీసుకుంటున్న వృద్ధులు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తూ ఎన్‌డిఏ కూటమికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియచేశారు. అలాగే హిందూపురం నియోజకవర్గంలో ప్రతి లబ్దిదారునికి ప్రతి నెలా 1, 2 తేదీల్లో వృద్ధాప్య పెన్షన్లు చేరే విధంగా చూడాలని కూటమి నాయకులకు ఆదేశాలు ఇచ్చిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా ఫించన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, జయచంద్ర, సూర్యప్రకాష్, వెంకటేష్, ఎంపిటిసి లలితమ్మ, మాలక్క, అరుణ, జనసేన మండల కన్వీనర్ బాలాజీ, తెలుగుదేశం, జనసేన నాయకులు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం చిత్రపటానికి వసుంధరదేవి పాలాభిషేకం

-పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి

పెన్షన్లు అందిస్తున్న నందమూరి వసుంధరదేవి





సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వసుంధరదేవి

హిందూపురం టౌన్, జూలై 1 ప్రభాతవార్త

ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధరదేవి సోమవారం హిందూపురంకు వచ్చారు. చిలమత్తూరు మండలం దేమకేతేపల్లి, లేపాక్షి మండలం చోళసముద్రం, పట్టణంలోని కోట ఏరియా, విద్యానగర్ ప్రాంతాల్లో ఆమె లబ్దిదారులకు పెన్షన్ల మొత్తాన్ని లాంచనంగా అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి ఆమె పాలాభిషేకం చేశారు. అదేవిధంగా సూగూరు ప్రాంతంల, మండలంలోని గోళ్లాపురం గ్రామంలో పెన్షన్లు పంపిణీ చేసి తిరిగి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటింటా పెన్షన్ పండుగ



పెన్షన్ అందిస్తున్న మున్సిపల్‌మాజీచైర్మన్ అనిల్

హిందూపురం, జూలై 1 ప్రభాతవార్త

ఏపిలో కొత్తగా కొలువుదీరిన టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుని 7 వేల రూపాయల పెన్షన్ మొత్తాన్ని లబ్దిదారులకు పంపిణీ చేయడంతో వారి ఇంటింటా పండుగ వాతావరణం నెలకొంది. పట్టణంలోని మోడల్‌కాలనీ, తదితర ప్రాంతాల్లో ఎన్‌టిఆర్ భరోసా ఫించన్ల పంపిణీలో మున్సిపల్‌మాజీచైర్మన్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప 1వవార్డులో జరిగిన పంపిణీలో పాల్గొన్నారు. 25వవార్డులో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ రాఘవేంద్ర, జనసేన నాయకులు నిమ్మకాయల రాము, తదితరులు హాజరయ్యారు. మోతుకుపల్లిలో టిడిపి నాయకులు చంద్రమోహన్‌యాదవ్ హాజరై లబ్దిదారులకు పెన్షన్లను అందించారు. జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ కొట్నూరులో లబ్దిదారులకు పెన్షన్లను అందించారు. తహశీల్దార్ శివప్రసాద్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా మోడల్‌కాలనీలో బిజెపి కౌన్సిలర్ అంజలి, కేంద్ర వ్యవసాయశాఖ విత్తన విభాగం డైరెక్టర్ రమేష్‌రెడ్డి అందచేశారు. హిందూపురం పట్టణ, మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వం పిలువు మేరకు టిడిపి నాయకులు, ప్రతినిధులు పెద్దసంఖ్యలో పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు.



పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ రాఘవేంద్ర

03ATP01_03ATP01.qxd 01-07-2024 PM 10:50 Page 1



# మంచి నీళ్ల బలరామారావు, జి.శ్రీధర్‌బాబులకు పిటిసి స్టేడియం వాకర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పదవీ విరమణ సత్కారం

అనంతపురం, జులై 1 ప్రభాతవార్త బ్యూరో

వృత్తిలో నిబద్దత, సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్, మంచినీళ్ల బల రామారావు, పో స్టుమాస్టర్ జి.శ్రీధర్‌బాబు అని అనంతపురం రిటైర్డ్ ఎపిఎస్‌పిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పిటిసి స్టేడియం వాకర్స్ అసోషియేషన్ అధ్యక్షులు కోమలపాటి సుధాకర్‌బాబు పేర్కొన్నారు. బుధవారం పిటిసి స్టేడియం వాకర్స్ అసోషియేషన్ ఆధ్వ ర్యంలో పిటిసి స్టేడియంలో వాకర్స్ సభ్యులు కలిసి ఆత్మీయ మిత్రులు పదవి విరమణ సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, రిటైర్డ్ సుధాకర్‌బాబు అధ్యక్షత వహిం చగా ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్, ఎస్ఎస్ఎ ముఖ్య వక్తగా వ్యవ హరించి సభను దిగ్విజయంగా కొనసాగించారు.

ఎస్కేయూ మాజీ రిజిస్ట్రార్ సుధాకర్ బాబు, కృష్ణమోహన్, రాజు, గాయత్రి మిల్క్‌డెయిరీ ముఖ్యులు శ్రీనివాసరె డ్డి, శ్రీరాములు తదితరులు పదవీ విరమణ పొందిన బలరామారావు, శ్రీధ ర్‌బాబు ఇరువురిని వారు డిపార్ట్‌మెంట్‌కి ప్రజలకు చేసిన పనులను ఉద్దే శించి మాట్లాడారు. వాకర్స్ సభ్యులు మాజీ ఏపిపి నాగలింగం, ఆర్ఐఒ రమే ష్, ఏపిజిబి మేనేజర్ అశ్వ ర్థ, మాజీ టౌన్ బ్యాంక్ మేనేజర్ లోకనాథ్, రంగస్వామి, సత్య రామ్ పోలీస్ డిపా ర్ట్‌మెం ట్, రామ్మోహన్ ఎక్సైజ్ డిపా ర్ట్‌మెంట్; వైవి రమణ పో లీస్ డిపార్ట్‌మెంట్, ఇందిరా ప్రియద ర్శిని హోటల్ ధనుంజయబా బు, వెంకట రంగయ్య, లెక్చరర్ సాయినాథ్, ట్రాన్స్‌కో సిబ్బంది రామలింగప్ప, ఎఇఇ, రవీంద్ర, డిఇఇ కార్పోరేటర్ చంద్రమోహన్‌రెడ్డి తది తరులు మంచి నీళ్ల బలరామారావు విధి నిర్వహనలో 40 సంవత్సరాలు పోలీస్ డిపార్ట్‌మెంట్‌కి సేవలు అందించారని, కరోనా సమయంలో అతని సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ సమావేశంలో వాకర్స్ అసోషియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బలరామారావు, శ్రీధర్‌బాబులను సన్మానిస్తున్న వాకర్స్

# పామిడిలో కలుషిత నీరు సరఫరా

## - రోగాలు ప్రభలే ప్రమాదం.. ఆందోళనలో ప్రజలు

పామిడి, జులై 01 ప్రభాతవార్త

పట్టణంలో డ్రైనేజీ కాలువలు అస్థవ్యస్థంగా మారిపోవటం కారణంగా కంపుకొడుతూ పైప్‌లైన్ ద్వార సరఫరా అవుతున్న త్రాగునీరు డ్రైనేజీనీరు కలుషితమై వస్తుండటంతో ప్రజలకు అష్టకష్టాలు తప్పటం లేదు. కలుషిత నీటితో రోగాలు ప్రభలే ప్రమాదముందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పలుచోట్ల డ్రైనేజీ కాలువల్లో త్రాగునీటి సరఫరాకు సంబందించిన పైప్‌లైన్ ఉండటమే కలుషితనీరు సరఫరాకు ప్రధాన కారణం అన్నది పలువురి వా ధన. డ్రైనేజీనీరు భూగర్భ పైప్‌లైన్ ద్వార మంచినీటితో కలిసిపోయి సరఫరా అవుతుండటంతో నీరు ధుర్వాసన వెదజల్లుతోందని సంబందిత అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని వాపోతున్నారు. డ్రైనేజీ కాలువలు అస్థవ్య స్థంగా మారిపోవటం తీవ్ర ధుర్వాసన వెదజల్లుతుండటం దోమలు ఉధృతి పెరిగిపోవటం ఫలితంగా అనేకమంది జ్వరం కీళ్ళు, ఒళ్ళు నొప్పులు డయేరి యాతో సతమతం అవుతూ సిహెచ్‌సి, ప్రైవేట్ క్లీనిక్‌లను ఆశ్రయిస్తూ చికిత్స పొందుతున్నట్లు సమాచారం. త్రాగునీరు కలుషితమై సరఫరా అవుతుండటం డ్రైనేజీ కాలువల్లో దోమలు విజృంభిస్తూ తీవ్రధుర్గంధం వెదజల్లుతుండటం ఫలితంగా కనీసం బోజనం చేయటానికి మనసు రావటం లేదని పరిస్థితి ఇలానే ఉన్నట్లైతే సమస్య మరింత జఠిలమై ప్రాణాతంకమైన వ్యాధులు సోకి ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోవాల్సిన దుస్థితి నెకొం టుందని పలవురు వాఖ్యానిస్తుండటం గమనార్హం.

**అధికారులు కార్యాలయానికే పరిమితమయ్యారా..**

ఎప్పటికప్పుడు పట్టణంలోని పలు ప్రాంతాలను సందర్శిస్తూ నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ ప్రజారోగ్యాలను పరిరక్షించాల్సిన గ్రామపంచాయతీ అధికారులు కార్యాలయానికే పరిమితమై సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. సచివాలయ ఉద్యోగులు గ్రాపంచాయతీ అధికారి సైతం జిల్లా కేంద్రంలో నివాసం ఉంటూ ఉదయం 11 గంటలకు విధులకు హాజరవుతూ కార్యాలయాల విధులకే పరిమితం అవుతుండటం కారణంగా పట్టణంలో పారిశుద్యం, డ్రైనేజీ, కలుషితనీరు సరఫరా ఇలా అనేక సమస్యలు రాజ్యమేలుతున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు గ్రామపంచాయతీ కార్యాలయంలో రాత్రి 10 గంటల వరకూ ఉంటూ విధులను నిర్వహిస్తున్నటువంటి శ్రద్ద విధులకు హాజరైనప్పటి నుండి పట్టణంలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించటంపై చూపిస్తే ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రగతి మరింత ముందుకెళ్ళే అవకాశాలున్నప్పటికీ ఆదిశగా చర్యలు చేపట్టిన దాఖాలాలు లేవన్నది జగమెరిగిన సత్యం. ఇక సచివాలయ ఉద్యోగులైతే ఏదో వచ్చాం.. వెళ్ళాం.. అన్నట్లుగా వ్యవహరిస్తూ అన్నట్లుగా వ్యవహరిస్తూ పిచ్చపాటి కబుర్లు చెప్పుకుంటూ అక్కడికి ఎవరు ఇచ్చారు.. ఎందుకో వచ్చారో పట్టించుకోలేని పరిస్థితుల్లో నిమగ న్నమై కార్యాలయాల విధుల సమయం ముగిసిన వెంటనే ఎవరి గమ్యస్థానాలకు వారు చేరుకుంటు న్నారే తప్ప సచివాలయాల పరిదిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టిని కేంద్రీకరించటం లేదని ఆయా కాలనీల ప్రజలు బహిరం గంగానే చర్చిం చుకుంట ుండటం కొసమెరుపు.



కలుషిత నీటిని బాటిల్‌లో చూపిస్తున్న దృశ్యం.

**నిరుపేదలకు అందని ద్రాక్షాగా ప్రభుత్వ వైద్యం..**

ప్రభుత్వ వైద్యం నిరుపేదలకు అందని ద్రాక్షాగా మారిందా అన్న అ ను మానాలు రేకేతుతున్నాయి. అటు పట్టణం ఇటు గ్రామాల్లో ఎప్పటి కప్పుడు పర్యటిస్తూ ఆరోగ్య సేవలను అందించాల్సిన ఆరోగ్య కార్యకర్తలు అటువైపు కన్నెత్తి చూడకపోగా చుట్టపుచూపుగా రాకపోకలను సాగిస్తున్నారన్న విమర్శ లున్నాయి. పట్టణంలోని అనేక ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లోని పలుచోట్ల ప్రజలు జ్వరం, కీళ్ళు, ఒళ్ళు నొప్పులు, డయేరియాతో సతమత మవుతూ ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తూ వైద్యసేవలను పొందుతున్నట్లు తెలుస్తోంది. గతంలో ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటిస్తూ గ్రామాలు, పట్టణంలోని ప్రాంతాల్లో పర్యటించి రోగాలు ఎలా ప్రభలుతాయి.. వాటి లక్షణాలను వివరిస్తూ ప్రజల్లో అవగాహణ కల్పిస్తున్న ఆరోగ్యశాఖ అధికారులు ప్రస్తుతం ఆదిశగా చర్యలు చేపట్టకపోవటంతో వారి అడ్రస్ కనుమరుగైందని చెప్పకనే చెప్పవచ్చు ఎందుకంటే పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ప్రజలు జ్వరం, కీళ్ళు, ఒళ్ళు నొప్పులు ఇబ్బందులు ఎదుర్కొం టుండటమే అందుకు నిదర్శనం అన్నది పలువురి వాధన. ఇప్పటికైనా ఆయాశాఖల అధికారులు పట్టణంలోని వివిధ ప్రాంతాలను సందర్శిస్తూ డ్రైనేజీ, దోమల నివారణకు చర్యలు చేపడుతూ డ్రైనేజీ కాలువల్లో వెళ్ళిన పైప్‌లైన్‌ను పరిశీలించి ఎక్కడెక్కడ లీకేజీలు ఉన్నాయో గుర్తించి మరమ్మత్తులు చేయిస్తూ స్వచ్చమైన త్రాగునీటిని సరఫరా చేస్తూ జ్వరం, కీళ్ళు, ఒళ్ళు నొప్పులతో సమతమం అవుతున్న వారిని గుర్తించటానికి ఇంటింటి సర్వేను చేపట్టి వైద్యసేవలను అందిస్తూ ప్రజారోగ్యాలను పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనావుంది.

# ఆకులేడులో కూటమి ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ



చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం



పింఛన్లు పంపిణీ చేస్తున్న కూటమి నాయకులు

శింగనమల, జులై 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆకులేడు గ్రామంలో సోమవారం టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఆధ్వ ర్యంలో పింఛన్ల పంపిణీ చేశారు. ఉదయం 6 గంట లకు గ్రామంలో మాజీ సర్పంచు రహంతుల్లా, గోగుల నాగభూషణం, బిజెపి జిల్లా బిసి ఉపాధ్యక్షులు కుంచెపు గంగాధర్ ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేర కు 1వ తేదీనే పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని, ఈ సందర్భంగా లబి ్దదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకి, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లె శ్రీని వాసులు, నరేష్, జయసింహా, శ్రీరాములు, బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పలకలు, పెన్నులు అందజేత

కదిరి, జులై 1 ప్రభాతవార్త

కదిరి రూరల్ మండలంలోని బురుగుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న చిన్నారులకు స్థానిక విశ్రాంత ఉద్యోగి మోక హరిమోహన్ కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం పలకలు, పెన్నులు, జామెట్రీ బాక్సులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోక హరిమోహన్ మాట్లాడుతూ.. తమ సతీమణి బురుగుపల్లి పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తిస్తోందన్నారు. పేద విద్యార్థులకు విద్యను ప్రోత్సహజంచాలన్న ఉద్దే శ్యంతో పలకలను, పెన్నులను, జామెట్రీ బాక్సులను అందించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణవేణి, మురళీకృష్ణ, వర్ష, ప్రశాంత్, లక్ష్మిసాయి, ఉపాధ్యాయులు ప్రభ, శ్రీనివాసులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పలకలు పంపిణీ చేస్తున్న విశ్రాంత ఉద్యోగి హరిమోహన్

# మండల వ్యాప్తంగా సజావుగా పింఛన్ల పంపిణీ



గుమ్మేపల్లిలో పింఛన్ పంపిణీ చేస్తున్న దేగల కృష్ణమూర్తి



కల్లుమడిలో పింఛన్లను పంపిణీ చేస్తున్న జనసేన పురుషోత్తం రెడ్డి

శింగనమల, జులై 1 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా సోమవారం పింఛన్ల పంపిణీ సజావుగా జరిగింది. జిల్లా పంచాయితీ అధికారి ప్రభాకర్, ఎంపిడి బివి.రమణ, తహాశీల్దారు శోభ న్‌బాబు ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు. శింగనమలలో సి.వెంక టేష్, అబ్దుల్ జీలాన్, మాసుల్ చంద్రమోహన్, శంకర్‌నారాయణ, బండి వెంకట నారాయణ, బోయ అక్బర్, జనసేన పార్టీ నేతలు బొమ్మన పురుషో త్తంరెడ్డి, మధు, శేషు, రాము, నరేష్, మహేష్, గణేష్, బండమీద పల్లిలో దేరంగుల శంకరయ్య, కాయల రమణ, గుమ్మేపల్లిలో దేగల కృష్ణమూర్తి, సర్పంచు దేగ ల లలితమ్మ, మట్లగొందిలో సర్పంచు రమేష్, సోదనపల్లిలో టిడిపి సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ చితంబరదొర, శివారెడ్డి, అట్టెరామాంజినేయులు, అట్టె శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# టెట్, డిఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

## - పూర్తి మెటీరియల్ స్టైఫండ్ ఇవ్వాలని అనంతపురం జాయింట్ కలెక్టర్‌కి వినతి

అనంతపురం న్యూటౌన్, జులై 1 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లో యువజన సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జాయింట్ క లెక్టర్‌కి ఉచిత డిఎస్సీ కోచింగ్ కోసం సమస్యలపై వినతిపత్రం ఇవ్వ డం జరిగింది. ఈ సందర్భంగా యువజన సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఎం.రామకృష్ణ కో-కన్వీ నర్ కసాపురం ఆంజినేయులు మాట్లాడుతూ.. దేశంలోనే అత్యంత తక్కువ వర్షపాతం కలిగిన ప్రాంతంలో అనంతపురం జిల్లా ఉన్నది, జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు లేక రాక ఇంటికి వెళ్లి కుటుంబానికి భారం కాలేక ఎక్కడో ఉండి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. గత ఐదు సంవత్సరాలుగా డిఎస్సీ నోటిఫికేషన్ లేక చిన్నచిన్న అద్దె గదుల్లో ఉంటూ ఉచిత భోజనాలు పంపిణీ దగ్గర దేవాలయాల దగ్గర ప్రసాదాలు తింటూ అర్థాకలితో జీవనం కొనసాగి స్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం నోటిఫికే షన్లు విడుదల చేస్తున్న క్రమంలో టెట్, డిఎస్సీ కోచింగ్‌ను ప్రభుత్వమే ఇచ్చి పూర్తిస్థాయి మెటీరియల్ అందించి, ఉపకార వేతనం అందజేయాలని జాయింట్ కలెక్టర్‌ని వారు కోరారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ వీలైంత తొందరలో కృషి చేస్తానని తెలియజేశారు.



జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# ప్రజలకు అండగా ఏర్పాటైన ప్రభుత్వమే చంద్రబాబునాయుడు ప్రభుత్వం

## - టిడిపి నేతలు వెంకటశివుడుయాదవ్, గుమ్మనూరు ఈశ్వర్ - ఇంటి వద్దనే లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా కింత సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ - చంద్రబాబునాయుడు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

పామిడి, జులై 01 ప్రభాతవార్త

ప్రజల ఆశలు ఆకాంక్షలను నెరవేర్చటమే లక్ష్యంగా వారికి అండగా చంద్ర బాబునాయుడు సారాధ్యం ప్రజాప్రభుత్వం ఏర్పాటైందని టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. అధికారులు ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణు లంతా కలిసి సోమవారం పండుగ వాతా వరణంలో ఇంటి వద్దకే వెళ్ళి లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ల ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ దేశ చరిత్రలో తొలిసారిగా ఒకేరోజు పెన్షన్లు పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడుకే దక్కుతుందన్నారు. రాష్ట్రా భివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబా బునా యుడు కృషి చేస్తున్నారని ఈక్రమంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలపా లన్నదే ఆయన ముఖ్యఉద్దే శ్యం అన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అంటూ మేము చెప్పా మంటే చేసి చూపిస్తామని ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీనే అందుకు నిదర్శనం అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమ ంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టి న తరువాత మొట్టమొదటి సంక్షేమ పథకం అమలు పండుగ వాతావరణంలో జరుగుతుండటం అదికూడా ఇదివరకు రూ.3 వేలు ఉన్నటు వంటి పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచి 3 నెలల బకాయితో కలిపి రూ.7 వేలను పంపిణీ చేయటం పట్ల లబ్దిదారుల జీవితాల్లో వెలుగును నింపినట్లై ందని తెలి యజేశారు. అంతకు ముందు టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, గుంత కల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పి ంచిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు ఫ్లెక్సీకి క్షీరాభిశేకం చేశారు. ఈకార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ ఛైర్మెన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరీ, నగరపంచాయతీ మాజీ ఛైర్మెన్ గౌస్‌ఫీర, మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌రఫీ, పట్టణ కన్వీనర్ కొట్టం మాలిక్, జనసేనపార్టీ అధ్యక్షులు ధనుంజయ, బిజేపి అధ్యక్షులు అంజినా యక్, టిడిపి నాయకులు ఆర్.ఆర్. రమేష్, వడ్డేశివ, బొమ్మా మోహన్, నల్లబోతుల శ్రీనివాసులు, కరూరు శివశ ంఖర్, శ్రీనిధి డాభా నిర్వాహకులు బోయ రామాంజనేయులు, నిమ్మకాయల శీన, బంగారు శీన, మహబూ బ్‌బాషా, పత్రా శ్రీనివాసులు, సుంకప్ప, తిమ్మప్ప, హుసేన్‌ఫీర తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం.



ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేస్తున్న గుమ్మనూరు ఈశ్వర్

# ప్రజల మనసుల్లో నిలిచేలా పనిచేస్తాం..!

**( మొదటి పేజీ తరువాయి )** క్లిష్ట పరిస్థితుల్లో అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆర్థిక రంగం ఏ పరిస్థితుల్లో ఉందనే అంచనా వేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మమ్మల్ని అందరినీ పిలిచి జూలై 1వ తేదీనే తమ ప్రభుత్వం చేపట్టే మొట్టమొదటి సంక్షేమ పథకం ఉదయం 6 గంటలకే మొదలు కావాలని జూన్ 29వ తేదీన ఉదయాన్నే బ్యాంకులకు వెళ్లాలని, మధ్యాన్నానికి బ్యాంకుల నుంచి డబ్బులు విత్‌డ్రా కావాలని, అక్కడి నుంచి 30వ తేదీన మండల, వార్డుల వారికీ డబ్బులు పంపిణీ చేయాలని, జూలై 1న ఉదయాన్నే లబ్దిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేయాలని అదేరోజు సాయంత్రంలోపు నూటికి నూరుశాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అదేశాలిచ్చారన్నారు. సీయం ఆదేశాల మేరకు ఉదయం 6 గంటల నుంచే పింఛన్ల పంపిణీకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్బరాజు, తహశీల్దార్ దస్తగిరయ్య, పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్, టీడీపీ సీనియర్ నాయకులు ప్యారం కేశవానంద, దేవినేని పురుషోత్తం, పి.రాజేష్, పాల గోవిందు, సి.భగవాన్, యేళ్ళ తిమ్మప్ప, సి.నాగేశ్వరరావు, డి.సాధిక్‌బాషా, సుంకన్న, ఖలంధర్, రహంతుల్లా, వార్డు సభ్యులు చేజాల ప్రభాకర్, పి.నిరంజన్‌గౌడ్, ఆయా వార్డుల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



లబ్దిదారుతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్



మంత్రి పయ్యావుల కేశవ్‌ను గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

**జిల్లాలో 2.89 లక్షల మందికి రూ.197.44 కోట్ల పింఛన్:**

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత పింఛన్ల పంపిణీ కార్యక్రమం 3 నెలల బకాయిలతో కలిపి జిల్లాలోని 2,89,508 మంది లబ్దిదారులకు 197.44 కోట్ల రూపాయల పింఛన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. ఉరవకొండలో మంత్రి పయ్యావుల కేశవ్‌తో కలిసి పింఛన్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో శ్రీకాకుళం, నెల్లూరు జిల్లాల తరువాత తర్వాత అనంతపురం జిల్లాలోనే ఎక్కువ పింఛన్లు ఇస్తున్నామన్నారు. బ్యాంకులో నుంచి శనివారమే నగదు విత్‌డ్రా చేయడం జరిగిందని పెన్షన్ల పంపిణీ కోసం మండల, గ్రామస్థాయి అధికారులను నియమించి ప్రతి 50 ఇళ్లకు క్లస్టర్‌గా మ్యాపింగ్‌చేసి వార్డు, గ్రామసభలు నిర్వహించి పింఛన్ల పంపిణీ చేపడుతున్నామన్నారు. సోమవారం రోజే వందశాతం పింఛన్ల పంపిణీకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

# నీట్ పరీక్ష ఫలితాలపై సమగ్ర విచారణ జరపాలి

## - ఎన్‌టిఏను రద్దు చేయాలి - కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి - పిడిఎస్‌యూ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వీరేంద్ర ప్రసాద్

అనంతపురం న్యూటౌన్, జులై 1 ప్రభాతవార్త

దేశ వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) నిర్వహించిన నీట్ పరీక్ష నిర్వహణ, ఫలితాలపై సమగ్ర విచారణ జరపాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయానలి ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు ఈ.భూషణం, కె.భాస్కర్ డిమాండ్ చేశారు. అనంతపురం పట్టణంలో రైల్వే స్టేషన్ నుంచి టవర్‌క్లాక్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ ధర్నాకు జిల్లా అధ్యక్షులు ఉమేష్‌నాయక్ అధ్యక్షత వహించగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు మాట్లాడుతూ.. నేషనల్ ఎలిజిబులిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ దేశ వ్యాప్తంగా వైద్య విద్యాకోర్సులు చదవాలనుకునే 24 లక్షల మంది విద్యా ర్థులు మే 5న ప్రవేశ పరీక్ష రాసారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ యూజి-2024 పరీక్ష నిర్వహణ సక్రమంగా నిర్వహజంచక పోవ డం వలన విద్యార్థులు తీవ్ర ఆం దోళనలు వ్యక్తం చేస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మహర్షి, సహాయ కార్యదర్శి కె.నాని, కోశాధికారి మహేంద్రబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్, రాష్ట్ర నాయకులు రాంబాబు, వినోద్, అఖండ, సత్యసాయి జిల్లా కార్యదర్శి నిరంజన్, నగర కార్యదర్శి శంకర్, సాయి మొదలైన వారు పాల్గొన్నారు.




నిరసన వ్యక్తం చేస్తున్న పిడిఎస్‌యు నాయకులు

# ఫేషియల్ అటెండెన్స్‌కు దూరంగా...592 మంది టీచర్లు...!

## అందులో కొందరు నాన్ టీచింగ్ ఉద్యోగులు కూడా గత నెల 13వ తేదీ నుంచి జూలై 1వ తేదీ వరకు అదే నిర్లక్ష్యం తెలిసినా పట్టించుకోని జిల్లా విద్యాశాఖ

అనంతపురం న్యూటౌన్, జూలై 1 ప్రభాతవార్త

కొందరు టీచర్లు సమయ పాలన పాటించడం లేదని...అలాంటి వారి ఆటలను కట్టివేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఫేషియల్ అటెండెన్స్‌ను తీసుకువచ్చింది. అయినా కూడా కొందరు టీచర్లు, నాన్ టీచింగ్ ఉద్యోగులు సమయ పాలన పాటించకుండా ఫేషియల్ అటెండెన్స్‌కు వేయ్యకుండా నిర్ల క్ష్యం చేస్తుండటం గమనార్హం. అనంతపురం జిల్లాలో 31 మండలాల్లో ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్‌స్కూల్స్, కేజీబీవీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాలల్లో 9587 మంది టీచర్లు, నాన్ టీచింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లు, నాన్ టీచింగ్ ఉద్యోగులు అందరూ ఉదయం 9 గంటలకు ఫేషియల్ యాప్‌లో అటెండెన్స్ తప్పనిసరిగా వేయాలి. 15 నిముషాల గ్రేస్ పీరియల్‌లో అయినా అటెండెన్స్ వేయాలని ప్రభుత్వ నిబంధన వుంది. కానీ కొందరు టీచర్లు, మరి కొందరు నాన్ టీచింగ్ ఉద్యోగులు సమయ పాలన పాటించకుండా...సమయానికి ఫేషియల్ యాప్‌లో అటెండెన్స్ వేయకుండా ఆలస్యంగా వస్తూ అటెం డెన్స్‌లో సంతకాలు చేస్తున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. వేసవి సెల వులు అనంతరం జూన్ 13వ తేదీ పాఠశాలలు పునఃప్రారంభం అయ్యాయి. ఆ రోజు 250 మంది టీచర్లు, నాన్ టీచింగ్ ఉద్యోగులు సమయానికి ఫేషియల్ యాప్‌లో అటెండెన్స్ వేయలేదని జిల్లా విద్యాశాఖలోని ఐటి సెల్ విభాగం గుర్తించింది. అంతే కాకుండా జూన్ 14,15,18.19.20వ తేదీల్లో కూడా అదే నిర్లక్ష్యం కొనసాగింది. 21వ తేదీ 510 మంది ఫేషియల్ అటెండెన్స్ వేయలేదు. 22న 772 మంది, 24న 595 మంది, 25న 413 మంది, 26న 557 మంది, 27న 535 మంది, 28న 498 మంది, 29న 260 మంది,, జూలై 1న 592 మంది టీచర్లు, కొందరు నా న్ టీచింగ్ ఉద్యోగులు ఫేషి యల్ యాప్‌లో సమయానికి అటెండెన్స్ వేయలేదని జిల్లా విద్యాశాఖ గుర్తించింది. కానీ విధుల పట్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న టీచర్లు, కొందరు నాన్ టీచింగ్ ఉద్యోగులుపై మాత్రం ఏలాంటి చర్యలు తీసుకోకుండా పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుండటం గమనార్హం. కనీసం ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ నిర్లక్ష్యం వీడి ఫేషియల్ అటెండెన్స్ వేయ్యని టీచర్లు, నాన్ టీచింగ్ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నాయి. అయితే దీనిపై జిల్లా విద్యాశాఖ ఎలాంటి చర్యలు తీసుకుంటాదని వేచి చూడాల్సిందే. దీనిపై వివరణ అడిగేందుకు వార్త విలేఖరి డీఈవో బి.వరలక్ష్మికి సోమవారం సాయంత్రం 4:53 గంటలకు ఒకసారి, 5:15 గంట లకు రెండో సారి ఫోన్ చేయ గా...ఆమె స్పందించలేదు.




# నాయకత్వ పటిమతోనే దేశ, రాష్ట్రాల అభివృద్ది

**( మొదటి పేజీ తరువాయి )** ఎన్టీఆర్ రూ. 35లతో ఫించన్ల వ్యవస్థను ప్రారంభించగా ఇప్పుడు రూ. 4వేలకు ఫించన్ల మొత్తాన్ని పెంచిన ఘణత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. జగన్‌రెడ్డి ఫించన్లను ఆశగా చూపి మోసం చేశారని, చెప్పిన మాట ప్రకారమే ఏప్రిల్ నెల నుండి పెంచిన మొత్తాన్ని అందిస్తున్నామన్నారు. ఎన్డీఏ ఖచ్చితంగా ప్రజా ప్రభుత్వం అవుతుందన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రం వెనుకబాటు తనానికి గురియ్యిందని, దీని నుండి గట్టెక్కించి, ప్రగతి వైపు నడిపించేందుకు ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారన్నారు. అంతకు ముందు మంత్రి పరిటాల శ్రీరాంతో కలసి ఇంటింటికి వెళ్లి ఫించన్‌ధారులకు ఫించన్ అందజేసారు. ఫించన్ల పంపిణీకి మంత్రి మొదటిసారిగా మండలంలోని వేల్పుమడుగు గ్రామానికి విచ్చేయడంతో కూటమి పార్టీల నాయకులు గజమాలలతో ఘణంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు కోటి సూర్యప్రాష్‌బాబు, ఆకులేటి వీరనారప్ప, టిడిపి మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, గంటాపురం జగ్గు, చల్లా శ్రీనివాసులు, అమర్నాథ్‌చౌదరి, సురేంద్ర, నెట్టెం రమణ, జక్కంపూడి నాగభూషణ సంగాల సూరి, సతీష్ కుమార్, అయ్యప్ప, సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, కేశవరెడ్డి, బాలరంగారెడ్డి, సదాశివ, బోయ ముత్యాలు, నాగార్జునరెడ్డి, చిదంబర్‌రెడ్డి, రంగానాయుడు, బాలాంజనేయ యాదవ్, రామాపురం కేశవ్, క్రిష్ణమూర్తి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ప్రజలతో మంత్రి సత్యకుమార్‌యాదవ్

---

సొసైటీ సంస్థ అనేక విద్య, వైద్య, సామాజిక కార్యక్రమాల్లో తమ వందు పాత్రను పోషిస్తూ అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ అనేక మంది విద్యార్థులకు వారి విద్యను మధ్యలో ఆగిపోకుండా తిరిగి చదువుకోవడానికి ఈ సంస్థ దోహదపడు తోంద న్నారు. ఈ ట్యుటోరియల్ ద్వారా విద్యార్థినిలు తమ చదువులో అత్యంత ప్రావీణ్యం పొంది మంచి విద్య అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు సుంకర రమేష్, దీప్ కిరణ్‌రెడ్డిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కవి, రచయిత ఉపాధ్యాయుడు గుంటి మురళీకృష్ణ, రిటైర్డ్ హెడ్మాస్టర్ రియా జుద్దీన్, అనంతపురం మాస పత్రిక సంపాదకుడు తోట నాగరాజు, ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు కె.దివ్యతేజ, స్వప్న బాయ్, జి.నందిత, నాగశివ, సాకేరాజా, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం జులై 1న 7వేలు అందజేత

## - అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్

అనంతపురం అర్బన్, జులై 1 ప్రభాతవార్త

ఎన్నికల్లో హామీ ప్రకారం జులై 1వ తేదిన పెంచిన పెన్షన్లతోపాటు 3నెలలతో కలిసి రూ.7వేలు ఇల్లు తలుపుతట్టి ఇచ్చేలా సీఎం చంద్రబాబునాయుడు చేశారని అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం అనంతపురం నగరంలోని పాతూరులో మొదట వీరబ్రహ్మేంద్రస్వామి గుడిలో పూజల అనంతరం ఎమ్మెల్యేతో దగ్గుపాటి ప్రసాద్‌తో కలిసి ఇంటింటికీ పంపిణీ చేశారు.

# ప్రతి నెల 1వ తేదినే ఇంటికే ఎన్టీఆర్ పింఛన్ భరోసా చేరుస్తున్న మీ ఇంటి పెద్దకొడుకు నారా చంద్రబాబునాయుడు - ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం టౌన్, జులై 1 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సోమవారం సువర్ణ అక్షరాలతో లిఖించ దగ్గ రోజు. దేశంలోనే రికార్డు స్థాయిలో వృద్ధులకు, వికలాంగులకు ఇతర కేటగిరీల వారి కి ఇచ్చిన మాట ప్రకారం 1000 రూపాయలు పెంచుతూ 4వేలు, మొదటి నెల 7వేలు, వికలాంగులకు 6వేలు ప్రత్యక్షంగా సీఎం చంద్ర బాబునాయుడు లబ్ధిదారులకు అందిస్తున్న సందర్భంగా కళ్యాణదుర్గం మున్సిపాలిటీలోని శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాలతో 8వ వార్డులో పట్టణ అధ్యక్షులు డి.శర్మాస్‌వలి ఆధ్వర్యంలో సచివాలయం-4 ఆజాద్‌నగర్, గుండ ప్పదొడ్డిలో ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి 7వేలు రూపాయలను పెంచుతూ మీ ఇంటి పెద్దకొడుకుగా మాట నిలుపు కుంటున్నారని ఎన్టీఆర్ పింఛన్ భరోసా తెలియజేస్తూ ప్రతి ఒక్క లబ్దిదారుడికి ప్రతి నెల 1వ తేది అందిస్తారన్నారు. 8వ వార్డు తెలుగుదేశం పార్టీ సభ్యులు ఎం. సునీల్, ఎర్రిస్వామి, టప్పుల్‌రాము, రం గనాథ్, రామాంజినేయులు, మణితేజ, శ్రీనివాసులు, ఇర్ఫాన్, ఎంసి సందీప్‌కు మార్, ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ కార్యక్ర మంలో సచివాలయ సిబ్బంది మనోజ్, నల్లప్ప, సతీష్, అక్బర్, అనితతో కలిసి పాల్గొని విజయవంతం చేశారు.



పింఛన్లను పంపిణీ చేస్తున్న దృశ్యాలు

# మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

## - చంద్రబాబునాయుడు లాంటి విజనరీ లీడర్ మనకుండటం మన అదృష్టం - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జులై 1 ప్రభాతవార్త

మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం అని పండుగలాంటి వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి సోమవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, లబ్దిదారుల ఆధ్వర్యంలో ఆమె కేక్ కట్ చేశారు. అనంతరం దివ్యాంగ బాలుడికి ఆమె స్వయంగా పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాడవా డలా సమాజ హితం కోరే నాయకులు అధికార యంత్రాంగం ఉద యం 6 గంటల నుంచి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాలు పంచుకు న్నా రని, ఇంతకు ముందు వున్న రూ.3వేల పెన్షన్‌ను 4వేలకు పెంచడం, మూ డు నెలల బకాయి మొత్తం కలిపి 7వేలకు పెన్షన్ పెంచి లబ్దిదారులకు ఇవ్వడం జరిగిందన్నారు. చంద్రబాబులాంటి విజనరీ నేత మనకుండటం అదృష్టమని గత ఐదేళ్లలో జరిగిన నష్టం రాష్ట్రానికి ఎక్కువని, క్లిష్ట పరిస్థి తుల్లో అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. నేడు పెన్షన్ పంపిణీ వల్ల పేదల కుటుంబాల్లో ఆర్థికంగా బలోపేతం అవుతున్నాయని, ప్రతి ఇంటిలో పండుగ వాతావరణం నెలకొం దన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు నియోజ కవర్గ ప్రత్యేక అధికారి బిపిఓ ప్రభాకర్, మండల ప్రత్యే క అధికారి ఇఇ చంద్రశే ఖర్, తహశీల్దారు శోభన్‌బాబు, ఎంపిడిఓ బివి. రమణ, ఐఓఆర్డి మురళి కృష్ణ, ఏపిఎం నారాయణస్వామి, ఎంఈఓ నరసింహరాజు, శివ ప్రసాద్, టిడిపి అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, టిడిపి నాయకులు గుత్తా ఆదినారా యణ, పెరవలి చిదానందనాయుడు, మారుతినాయుడు, కొట్టాల సురేష్, గుర్రం లక్ష్మినారాయణ, సి.వెంకటేష్, చిన్న జలాలపురం సుధాకర్, బోయ సత్యనారాయణ, మాసుల్ చంద్రమో హన్, ముంతా వెంకటేష్, అట్టె శ్రీ నివాసులు, బండి వెంకటనారాయణ, జడేజా, జనసేన పార్టీ నేతలు మండల కన్వీనర్ తోట ఓబులేసు, తోట నాగశేషమ్మ, తోట రామ్మోహన్, మధు, శ్రీవాణి, శేఖర్, ఆ పార్టీ నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



దివ్యాంగ బాలుడికి పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# మాట తప్పడం జగన్ నైజం.. మాటను నిలుపుకోవడం చంద్రబాబు కే సొంతం

## - అవ్వాతాతల ముఖంలో చిరునవ్వు.. - పండుగ వాతావరణంలో మడకశిర నియోజకవర్గం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ - ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, జులై 1 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్టీఆర్ కూటమి అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ ఒక పండుగ వాతావరణంలో కొనసాగి ంది. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ల పంపిణీ జులై 1వ తేదిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సచివాలయ ఉద్యోగుల ద్వారా పంపిణీ చేయడంతో అవ్వాతాతల ముఖంలో చిరునవ్వులు కనిపించాయని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలి పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అవ్వాతాతలకు 7వేల రూపాయలను ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా పండుగ లాగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. అవ్వాతాతల ముఖంలో చిరునవ్వులు చిందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడికి తామంతా రుణపడి ఉంటున్నా మన్నారు. గత ప్రభుత్వం 5 సంవత్సరాలకు 250 రూపాయలు పెంచారని, చంద్రబాబునాయుడు మేనిఫెస్టోలో చెప్పినట్లు ఏప్రిల్ మాసం ను ంచి వెయ్యి రూపాయల వంతున జులైకి మొత్తం 7వేలను ఒకేసారి అందించారన్నారు. పెన్షన్ల పంపిణీతో అన్ని హామీల అమలుకు చంద్రబాబు తొలి అడుగు వేశారన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లా డుతూ.. సంక్షేమ పాలనకు నంద మూరి తారకరా మారావు ఆధ్యుడు అయితే రామన్న పాలన మించి నేడు చంద్రన్న పాలనలో పండుగలాగా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఉద్యోగిల 1వ తేదినే జీతం తీసుకునే విధంగా పెన్షన్ తీసు కుంటున్న వృద్దులు వికలాంగులు వితంతు వుల్లో ఆనందం తాండవి స్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి న్యాయవాది రాధాకృష్ణ, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, కౌన్సిలర్లు నరసింహరాజు, శ్రీనివాసులు, హనుమంతు, ఉమాశంకర్, రమేష్, వైస్ చైర్మన్ వెంకటలక్ష్మి, బలరాం, పట్టణం మండల కన్వీనర్లు మనోహర్, లక్ష్మినారాయణ, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, కల్లుమరి సర్పంచు నాగరాజు, సీనియర్ నాయకులు అక్కంపల్లి బాబు, అశ్వర్థనారాయణ, డీలర్లు రవి, చంద్ర, సోము, వెంకటాద్రి, నరసింహారెడ్డి, మహిళలు, ఆర్‌పి.శకుంతలమ్మ, బ్రమరాంబిక వరలక్ష్మమ్మ, గాయత్రి, కుము ద నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పొలంలో వృద్దులకు పెన్షన్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు చిత్రపటానికి పాలాభి షేకం చేస్తున్న ఎమ్మెల్యే రాజు, గుండుమల

# మున్సిఫల్ ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ప్రమాణం చేసిన ఎమ్మెల్యే కందికుంట



ప్రమాణ స్వీకారం చేస్తున్న కందికుంట



ఎమ్మెల్యే కందికుంటను సన్మానిస్తున్న వాల్మీకి పవన్, కౌన్సిలర్ రంగారెడ్డి

కదిరి, జులై 1 ప్రభాతవార్త

కదిరిమున్సిపాలిటీ ఎక్స్‌అఫిషియో సభ్యుడిగా స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో సోమవారం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. వైస్ చైర్మన్ గంగాదేవి అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ కె.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో కందికుంట ఎక్స్ అఫిషియో హోదాలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కందికుంట వెకట ప్రసాద్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి తనవంతు సహాయ సహకారాలు అందించి కదిరి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతామన్నారు. ఇందుకు పార్టీలకు అతీతంగా మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు ఇందుకు సహకరించాలని ఆయన కోరారు.

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం..ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

బుక్కరాయసముద్రం, జూలై 1 ప్రభాతవార్త

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలుచేస్తామని శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అన్నారు. సోమవారం ఎమ్మె ల్యే సొంతగ్రామమైన శిద్దరాం పురం గ్రామం బుక్కరా యస ముద్రం మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద రూ,7000 రూపాయలు ఇంటింటికి పంపిణీచేశారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ఎన్నికల హీమీలో ఒక్కటైనా పెన్షన్ పెంపు గురించి ముఖ్య మంత్రి గా ప్రమాణస్వీ కారం తర్వాత సంతకం చేసి ప్రజల నమ్మకాన్ని ముఖ్యమంత్రి చం ద్రబాబు నిలబెట్టారు. ఇచ్చిన మాటప్రకారం 3000 వేల నుండి 4000వేలకు పెంచుతూ ఏప్రిల్,మే,జూన్ నెలలకు సం బందతించి నెలకు 1000 రూపాయల ప్రకారం 3000 వేల తోపాటు 4000వేలు కలిపి 7000 రూపాయలను దేశంలోనే ఇంటింకి పింఛన్లు స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇవ్వడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. పేదవారి కళ్ళల్లో ఆనందం,సంతోషం చూడటమే ముఖ్యంత్రి అజెండా,ఇచ్చిన మాట అమలు చేసి పింఛను పెంపు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు అవ్వతాతలు, వితంతు మహిళలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపీపీ సునీత, పసుపుల హనుమంతురెడ్డి ,మండల కన్వీనరు అశో కుమార్,నాయకులు కేశన్న,దండువారిపల్లి ఆదినా రాయణ, ఓబులపతి,పొడరాళ్ళ రవీంద్ర,బుల్లే నారాయణస్వామి,తోపాటు అదికారులు టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.



పింఛన్లు పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



ఎమ్మెల్యేని సన్మానిస్తున్న గ్రామస్తులు

# చంద్రబాబుకు పాలాభిషేకం

నల్లమాడ, జూలై 01 ప్రభాతవార్త,

రాష్ట్రంలో ఉన్న వృద్దులు, వికలాంగులు, వితంతువుల్లో భరోసా నింపేందుకు ఫించన్ల సొమ్ము పెంచిన ముఖ్య మంత్రి చంద్రబా బునా యుడుకు తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ నాయకులు రవీంద్ర నా య క్, లబ్దిదారులు సోమవారం మండలంలోని కొండకిం దతాండలో చంద్ర బాబునాయుడు చిత్రపటా నికి పాలాభిషేకం చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మే రకు పెంచిన రూ.1000లతో పాటు మూడు నెలల బకాయితో కలిపి రూ 7వేలను పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమపథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఆ కోవలోనే ఫించన్లను రెట్టిం పు చేసి వృద్దులు, వికలాంగులు, వితంతువులో భరోసా నింపా దన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకు లు, వృద్దులు కేకు కట్‌చేసి స్వీట్లుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



చంద్రబాబు చిత్రపటానికి పాలా భిషేకం చేస్తున్న రవీంద్రనాయక్

# .ప్రజల ఫిర్యాదులను అలసత్వం లేకుండా చట్ట పరిధిలో పరిష్కారం చూపండి - జిల్లా ఎస్పీ గౌతమిశాలి

అనంతపురం, జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజలు అందజేసే ఫిర్యాదులను అలసత్వం లేకుండా చట్ట పరిధిలో పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ గౌతమిశాలి పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన న్యాయతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లా ఎస్పీ సోమవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఎస్పీ 114 ఫిర్యాదులు స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్య భర్తల గొడవలు, కుటుంబ సభ్యులు, రస్తా వివాదాలు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్.విజయభాస్కర్‌రెడ్డి, జి.రామకృష్ణ, సెబ్ సిఐ ఇందిర తదితరులు పాల్గొన్నారు.



సమస్యలను వింటున్న జిల్లా ఎస్పీ గౌతమిశాలి

# పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె

## - గ్రామాల్లో పండుగ వాతావరణం - ఎమ్మెల్యేపై పూలవర్షం కురిపించిన టిడిపి మహిళలు

అమడగూరు, జూలై 1 ప్రభాతవార్త

అమడగూరు మండల వ్యాప్తంగా సోమవారం ఉదయం 6 గంటలకు ఆయా శాఖల సిబ్బంది, సచివాలయం సిబ్బంది ఎన్టి ఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటైన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పెన్షన్‌ను 4 వేలకు పెంచడంతో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి బకా యి పడిన వెయ్యి రూపాయల చొప్పున మొత్తం 7 వేల రూపా యలను పెన్షన్‌దారులకు వారి ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేశారు. ఇందులో భాగంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘు నాథరెడ్డి చేతుల మీదుగా నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలా భిషేకం చేశారు. అనంతరం అమడగూరు ఎస్‌సి కాలనీలో భారీ కేక్ కట్ చేసి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు మొట్టమొదటి సారిగా వృద్ధులకు 35 రూపాయల చొప్పున పెన్షన్ పథకాన్ని ఏర్పాటు చేశారని అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 200 నుండి ఒకేసారి 2 వేల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో 2 వేల నుండి 3 వేలకు పెంచగా ఒక సంవత్సరానికి 250 రూపాయల చొ ప్పున ఐదు సంవత్సరాల్లో వెయ్యి రూపాయలు పెంచడం చాలా దుర్మార్గ మన్నారు. ప్రస్తుతం మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల ప్రకారం 3 వేల నుండి 4 వేల రూపాయలకు ఒకేసారి పెంచడం పట్ల రాష్ట్ర ంలో పెన్షన్‌దారులు పండుగవాతావరణంగా అదృష్టంగా భావిస్తున్నా రన్నా రు. అదేవిధంగా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు, తల్లికి వంద నం పథకం కింద ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయలు, ప్రతి ఇంటి కి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహాశక్తి పథకం కింద 18 సంవత్స రాలు దాటిన ప్రతి ఒక్క మహి ళకు 1500 రూపాయలు, రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగులకు ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగ భృతి కింద నెలకు 3 వేల రూపాయలు అందచేయడం జరుగుతుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీఓ వంశీకృష్ణ, తహాశీల్దార్ రామనాథ్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్‌రెడ్డి, డిప్యూటీ తహాశీల్దార్ వెంకటరెడ్డి, సిఐ రాజేం ద్రనాథ్‌యాదవ్, కన్వీనర్ గోపాల్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు దేవర శ్యాంబాబునాయుడు, ఎస్‌టి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాలేనాయక్, మార్కెట్‌యార్డుమాజీచైర్మన్ కృష్ణ మూర్తి, ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ, మహిళా అధ్యక్షురాలు కరే గా యత్రి, నాగేంద్రరెడ్డి, వడ్డెర సంఘం అధ్యక్షులు కిష్టప్ప, డి.రమణప్ప, లక్ష్మన్న, బిసి సెల్ అధ్య క్షులు నాగరాజు, సీనియర్ నాయకులు రాజారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బోడెప్ప, నంజప్ప, కుమార్, రెడ్డప్ప, దొడ్డం మూర్తి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు చం ద్ర, టైలర్ రామాంజులు, తమ్మిలరెడ్డి, వంటూరు ఆదినారాయణరెడ్డి, డైమండ్ అంజి, భజంత్రీ మూర్తి, స్టూడియో మూర్తి, రామానాయక్, గోవిందు నా యుడు, శంకర్‌నాయుడు, రమేష్‌నాయుడు, సిద్ధు, అంజి, దేవరాజ్, తదిత ర పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



పెన్షన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలా భిషేకం చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

# పండుగ వాతావరణంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమం

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు పంపిణీ చేస్తాం - రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత,ఎంపి పార్థసారథి

ఆత్మకూరు జూలై 1 ప్రభాతవార్త

మండలవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంతో పండుగ వాతావరణం నెలకొంది. రాప్తాడు ఎమ్మెల్యే, మాజీ మంత్రి పరిటాల సునీత,హిందూపురం ఎంపి పార్థసారథి ఆత్మకూరు మండల కేంద్రంలో లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.సోమవారం మెదటిగా పింఛన్లు లబ్దిదారులతో కలిసి ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి పింఛన్లు పంపిణీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత,ఎంపి పార్థసారధిలు మాట్లాడుతూ ఎన్నికల సమరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం పింఛన్లును 4 వేలు పెంచి,ప్రతి లబ్ధిదారు నికి పింపిణీ చేయడం జరుగు తుందని పేర్కో న్నారు.ప్రతి నెల 1వ తేదిన ప్రతి ఒక్కరి కళ్లలో ఆనందం కనిపిస్తోందన్నారు.రాష్ణంలో 65 లక్షల మంది కిపైగా ఇండ్లులో పండుగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తపరిచారు. పెంచిన మూడు నెల పింఛన్‌తో పాటు ఈనెల 4వేలు రూపాయలతో కలిపి 7 వేలు రూపా యలు పంపిణీ చేస్తూన్న మని లబ్దిదారులకు తెలియపరిచారు. తెలుగుదేశం పార్టీ పాలనలోనే సామాజిక భద్రత పింఛన్లు పంపిణీని మొదలు పెట్టారని తెలియ జేశారు.గత ప్రభుత్వంలో అర్హత లేకున్న చాలా మంది పింఛన్లు తీసుకు న్నారని,అలాగే తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులని పింఛన్లు తొలగించడం జరిగిందని మండిపడ్డారు. నియోజకవర్గంలో అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి పింఛన్లును అందిస్తామని, పార్టీలు,వర్గాలు చూడమని స్పష్టం చేశా రు. రాష్ణంలో ఆర్థిక పరిస్థితి బాగా లేక పోయిన ఇచ్చిన మాట ప్రకారం హామీ లను నెరవేరుస్తామన్నారు. అనం తరం ఇంటింటికి వెళ్లి పింఛన్లును పంపిణీ చేశా రు.దీంతో లబ్దిదారులు సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివా సులు,హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి,రాష్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి, సుబ్బర హరికృష్ణ, నాయీబ్రహ్మణ సాధికార కమిటీ సభ్యులు మంగళి ఆనంద్, విశ్వ బ్రాహ్మణ సాధికార రాష్ర కమిటీ సభ్యులు సూర్యనారాయణ చారి,మాజీ కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ పిల్లల వేణు గోపాల్, మాజీ ఎంపిపి పిల్లల ప్రతాప్, మాజీ కన్వీనర్లు కృష్ణమోహన్ చౌదరి, మనోరంజన్, సూరి, వాల్మీకి సాధికార కమిటీ సభ్యుడు కందుల ఓబుళపతి, బీసీ సెల్ ఉపాధ్య క్షులు రాజా రమేష్,మండల తెలుగు యూత్ అధ్యక్షులు ఆనంద్, మైనార్టీ నాయకుడు బాబా,మండల తెలుదేశం నాయకులు పూల ఓబుళపతి, అక్కు లప్ప, రాందాసు, అద్దెప్ప,రవీంద్రరెడ్డి, మల్లన్న,గ్యాస్ శీనా,చికన్ వలీ,పి, యాలేరు లోకనాథ్‌రెడ్డి,జయశీల,చెన్నమ్మ,తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలా భిషేకం చేస్తున్న ఎమ్మెల్యే,మాజీ మంత్రి పరిటాల సునీత,ఎంపి పార్థసారధి



ఇంటింటికి పింఛన్లు పంపిణీ చేస్తున్న నాయకులు,అధికారులు

# పేదల దేవుడు చంద్రబాబు

## - ఫించన్ల పెంపుతో వృద్దులు, వికలాంగులకు భరోసా నింపిన బాబు - ఫించన్ల పంపిణీలో -ఎమ్మెల్యే సింధూర, మాజీమంత్రి 'పల్లె'

నల్లమాడ జూలై 1 ప్రభాతవార్త,

రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాల ను ప్రవేశపెట్టిన పేదల దేవుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం నల్లమాడ, గోపేపల్లి, రాగానిపల్లి గ్రామాలల్లో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. మొదట నల్లమాడలో సత్యమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంత రం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ పెంచిన రూ.1000లతో పాటు మూడు నెలల బకాయితో కలిపి రూ 7వేలను అందించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు పండుగ వాతావరణం కనిపిస్తోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పెంచిన ఫించన్లు ఈ రోజు నుంచి పంపిణీ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. సామాజిక భద్రత ఫించన్ల వ్యవస్థను తీసుకొచ్చింది టీడీపీని సేనని, రూ.35రూపాలయ నుంచి రూ.4వేలు పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీ దక్కుతుందన్నారు. వితంతువుల్లో భరోసా నింపేందుకే ఫించన్ల సొమ్ము పెంచామన్నారు. ఫించను పెంపుతో వృద్దులు, వికలాం గులు ఇతరులపై ఆధాపడాల్సిన అవసరం లేదన్నారు. దేశ చరిత్రలో తొలిసారి ఒకే రోజు ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 65వేల మంది లబ్దిదారులకు రూ. 4408 కోట్లను పంపిణీ చేసి చరిత్ర సృష్టించిందన్నారు. రా బోవు కాలంలో రాష్ట్ర అభివృ ద్ధి తెదేపాతోనే సాధ్యమని అం దుకు ప్రజలు సహకరించాలన్నారు. ప్రజల కష్టాలను తీర్చడానికి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ భాగ్యరేఖ, తహాశీ ల్దార్, ఎంపీడీఓ, మండల కన్వీనర్ మైలేశి వశంకర, చిట్టిబాల రాజారెడ్డి, సలాంఖాన్, మైలే రామచంద్ర, దాదిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, బుట్టి నాగబూషణం నాయుడు, డీలర్లు శంకర, వెంకట్రామారెడ్డి, శ్రీరాములు, నాగరాజు, ఐ టీడీపీ నాయకులు మహేష్ పాల్గొన్నారు.



ఫించన్లను పంపిణీ చేస్తున్న ఎమెల్యే సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

# చంద్రబాబు అంటే నమ్మకం.. ఆయన మాట ఇస్తే తప్పేది ఉండదు

## - ఇచ్చిన మాట ప్రకారం రూ.7వేలు ఇంటింటికీ అందిస్తున్నాం - ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, జులై 1 ప్రభాతవార్త

చంద్రబాబు అంటే నమ్మకం అని, ఆయన మాట ఇస్తే తప్పేది ఉండదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అ న్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో పింఛన్ల పంపిణీ ఊరువాడ ఒక పండుగ వాతా వరణంలో సాగింది. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాతూరు నుంచి పింఛన్ల పంపిణీ కార్యక్ర మాన్ని జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్‌తో కలిసి ప్రారం భించారు. ముందుగా రాణజ నగర్‌లోని బ్రహ్మంగారి ఆల యం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లబ్దిదారు లతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే జనసేన, బిజెపి నాయకులతో కలిసి స్వయంగా ఇంటింటికీ వె ళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడు తూ.. ఇవాళ రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఒక పండుగ వాతావరణం కనిపి స్తోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛ న్‌ను అందించిన మాట నిలబెట్టు కున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టిడిపి నాయకులు

# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం టిడిపి రాష్ట్ర కార్యదర్శి

బుక్కరాయసముద్రం జూలై 1 ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తోనే సాధ్యం జగన్ 5 సంవత్సరాల పరిపాలనలో అభివృద్ధిలో ఎంతో వెనుబడిందని టీడీ పీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కె.రామలింగారెడ్డి అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని పసులూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పించన్లు ఇంటింటికి పంపిణీచేశారు. ఈ సందర్భంగ వారు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కేక్ కట్‌చేశారు అనంతరం వారు మాట్లడుతూ మెట్టమెదట పించన్లు పథకం తీసుకొచ్చినది స్వర్గీయ నందమూరి తారక రామారావు,గత ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి 1000 రూపాయలు పెంచడానికి 5 సంవత్సరాలు పట్టింది, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి ఫించన్లు పెంపు పై తొలిసంతకం చేసిన గనత చంద్రబాబునాయుడు కే దక్కుతు ందన్నారు.జగన్ 5 సంవత్సరాల్లో వేలకోట్ల రూపా యలు అప్పులుచేస్తు అభివృద్ధి ఏమాత్రం ప టి ం చ ం క లే ద న్నారు.యువతకు ఉపాదిలేక పొరుగు రాష్ట్రలకు వలసలు వెళ్లారు.మూడు రాజదానులని ఒక్కరాజ దానికూడ కట్టలేదు. చంద్రబాబునాయుడు అభివృదికి బాటలువేస్తు రాష్ట్ర రాజదాని అమరావతి లో రాజదాని నిర్మాణం పనులు చరవేగంగా జరుగుతు న్నాయన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపీటీసీ నాగలక్ష్మి టిడిపి మండల కన్వీనరు అశోకు మార్,కేశన్న, మల్లే సు,మాజి సర్పంచు రామ క్రిష్ణారెడ్డి, అదికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పించన్లు పంపిణీ చేస్తున్న రామలింగారెడ్డి,టిడిపి నాయకులు